**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 14.07.2015
విజయవాడ

# రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వల్లనే గోదావరి పుష్కర మహా విషాదం

ఈ రోజు ప్రారంభమైన గోదావరి పుష్కరాల స్నానఘాట్‌వద్ద సుమారు 40 మంది మరణించడం, వందలాది మంది గాయపడడం తీవ్ర విషాదకరం. మృతులపట్ల సంతాపం, బాధిత కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నాం. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలనీ,గాయపడినవారు పూర్తిగా కోలుకునేవరకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

పుష్కరాలకు భారీగా తరలిరమ్మని ప్రచారం చేసిన ప్రభుత్వం ఆ మేరకు వచ్చిన యాత్రికులకు సరైన సౌకర్యాలు, భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వ అసమర్ధత వలన జరిగిన ఈ విషాదంపై న్యాయ విచారణ జరపాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పుష్కర ఏర్పాట్లు సక్రమంగా చేయడానికి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. తదుపరి ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు ఎట్టి అసౌకర్యానికి గురి కాకుండా వసతులు కల్పించాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి